# వచ్చిన కోడలు

"లీలా! ఇది నీకు ఎన్నోసారి చెప్పడం? జపను లన్నీ మాని, ఈ పరీక్షకి చదవమని?"

"ఇదిగో వస్తున్నా నండీ!"

"ఇంకా ఎప్పుడు రావడం?"

"వచ్చేస్తున్నా నండీ! మరీ ఆవిడ మీద పనంతా అప్పగించి లేచివస్తే ఏం బాగుంటుం దండీ!"

"ఏమయినా సరే అవన్నీ ఆవిడ చూస్తుంది. నువ్వు వచ్చి చదువు. నామీద పిసరంత గౌరవము వుందా? పిడి లెక్క ఎంత అన్నట్టు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నావు."

"లేదండీ వచ్చేస్తున్నాను. అత్తయ్యగారికి పెద్ద వయస్సులో కోడలొచ్చి కూడా చాకిరీ యేనా?" ఏం సుఖపడుతున్నారండీ ఆవిడ మన వల్ల! విశ్రాంతి తీసుకోవలసిన రోజులు! లోకం మన్నిచూసి నవ్వుతోంది." అంది లీల లాలనగా తడిచెయ్యి కొంగుని తుడుస్తూ."

"కాదు లీలా నేనన్నదాంట్లో తప్పేముంది చెప్పు! ఒక రెండేళ్ళు కష్టపడితివా బి. ఏ. డిగ్రీ పుచ్చుకుంటావు, పెద్ద వుద్యోగస్తురాలి వవుతావు. అప్పుడు నీవు అమ్మని బాగా సుఖపెడుదువుగాని, ఇప్పుడు చాలీ చాలని గుమాస్తాగిరీ నాటయ్యాభై తో ఎటూ చాలక అవస్త పడుతున్నాము. ఒక పండక్కయినా నీకు మంచి చీర కొనలేకపోతున్నాను. బాబుకి ఒక ముద్దూ ముచ్చ తీర్చలేని తండ్రి నయ్యాను. ఈ పరిస్థితు లన్నీ నీకు తెలియనివా లీలా? కాలానుగుణ్యంగా మనం ప్రవర్తించి లోటును దిద్దుకోవాలి, ఈకాలంలో స్త్రీలంతా పురుషులతో సమానంగా చదివి వుద్యోగాలు చేస్తున్నారు. ఇటువంటి అవకాశాలుండి కూడా మనం జీతం చాలదని బాధపడటం న్యాయం కాదు. తగిన మార్గాన్ని చూచి ఆచరించటంవల్ల పొరపాటుండదు. నువ్వు నా అర్ధాంగి వయ్యావని ఎంతో సంతోషించాను. నా ఆశయాలూ నీ ఆశయాలూ ఒక్కలాగే వుంటా యని ఆనందించాను. అందుకే అందర్నీ కాదని నిన్ను వివాహమాడేను, పెద్దవాళ్ళు కట్నాలకోసం ఆశించినా అందర్నీ కాదని నిన్ను కట్నంలేకుండా పెళ్ళి చేసుకున్నాను. నువ్వు నేను చెప్పినదాన్ని అపార్థం చేసుకోకు లీలా! మనిద్దరికీ వుద్యోగాలు అయినప్పుడు ఎలా వుంటుందో ఆలోచించుకో! చక్కగా వంటవాడూ, బాబుకి నౌకరూ, నీకూ నాకూ చిన్నకారు, షికారూ కదూ? అని లీలని దగ్గరగా తీసుకున్నాడు.

"అబ్బా వుండండీ!" అని లీల దూరంగా జరిగి ఈ పాఠం రావటంలేదు కాస్త చెప్పండి అని, పాఠాలు చదువుతుంది,

కోడలొచ్చిందని నా మొహానికి సుఖమంటూ వుందా? నా ఖర్మం కాకపోతే. అందరి కోడళ్ళు ఇలాగే వున్నారూ? కాఫీ కలిపి పిలుస్తేగానీ గది లోంచి రావాయె, కోడలుంది నీకేమమ్మా! అంటారు అంతా. వాళ్ళ కేంతెలుసు నా బాధ? ఏమిటో కాలేజీ బి. ఏ యేలుట ఎందుకో ఈ చదువు చదివి ఏం వెలగపెడుతుందో? మొగాడు వాడు చదవమంటే మాత్రం ఆడదికదా? పాటి ఆడదాని కష్టం తెలియక్కర్లా? అసలు ఈ దిక్కుమాలిన సంబంధం వద్దురా అంటే విన్నాడూ! అప్పట్లేనివాళ్ళు వృద్ధాప్యంటికి రాగానే ఇలాగే కళ్ళు నెత్తికెక్కుతాయి, ఎవరికోసం చేస్తుందని మొండికేసి కూచుంటేసరి ముస్తాబయి. నేనింక ఈ చాకిరీలు చెయ్యలేనుబాబూ, నా తాడుతెగుతోంది" అంటోంది అత్తగారు కాఫీ కలుపుతో.

తాళ్ళూరి వెంకట మహాలక్ష్మి

"లేదండీ అత్తయ్యగారూ! మీరు లెండి నేను వచ్చి కలుపుతాను. పాఠం వస్తేగానీ కదలడానికి వీల్లే దన్నారండీ, ఆలస్యమయింది. నా కివ్వండి!" అంటూ కాఫీగిన్ని తీసుకోబోతుంది.

"వద్దమ్మా వెళ్ళి గదిలో చదువుకో! కలపగానే, వున్నాగా! ఇద్దరికీ తీసుకొచ్చి ఇస్తాను!

ఎటూ చెప్పలేని లీల బేలపోయి నుంచుంటుంది భర్తకి చెపితే ఆయన వినరు. ఈమెతన్ను సాధించడం. ఇందులో నా తప్పేముందని? నాకీ శిక్ష? చదవనంటే ఆయన ఒప్పుకోరు. ఇంతకీ ఆయన లేనంతసేపూ చాటుగా ఆమెకి అన్నీ చేస్తూనే వున్నానుగా? కొడుకు మనస్తత్వం ఎరిగుండికూడా నన్నే నిందిస్తా రెందుకో? పోనీ ఆమె అన్నమాటలు చెప్తే మనస్సు మార్చుకుంటారేమో? ఛా! తల్లీ కొడుకూ! ఈవేళ నేను వచ్చి ఇద్దరినీ విడదియ్యనా? నాలాంటి ఆశయాలు ఆమెకి మాత్రం వుండవూ? నవమాసాలు మోసి పెంచిన తల్లికి అధికార ముండదా? కన్నతల్లిమీద నేరం చెప్పి, కలహం లేవదియ్యనా ఆమెకిమాత్రం సుఖపడాలనే కోరిక వుండదూ? అలా ఎన్నటికీ జరగనివ్వను. ఆయనకే మంచిగా చెప్పి చదువుమాని ఆమెని కూర్చోపెట్టే ఏర్పాటు చెయ్యాలి. ప్రపంచంలో ప్రతి స్త్రీ సంసారం చెయ్యటంలా? అందరూ నాలాగే అత్తలచేత చేయించు కుంటున్నారా? ఆదర్శ మహిళ అనిపించుకోవాలంటే సంసారాన్ని సన్మార్గంలో నడుపుకోవాలి. పెద్దల మాట వినాలి. నిజంగా ఇవాళ తో పుస్తకాలకి స్వస్తి చెప్పాలి. ఇదే నా ఆఖరి తీర్మానం.

అప్పుడే లోపలి కొస్తున్న భర్త "లీలా! నిన్న ఇచ్చిన లెక్కలన్నీ వచ్చాయా? పరీక్షలు రెండు నెల్లు. ఇక ఎలా ప్రిపేరవుతున్నావో?"

"నేనొకటి ఆలోచించానండీ, మీరు ఈ అంటేనాకీ చెప్తాను.

"ముందు చెప్పు లీలా విసిగించక."

"ఏమీలేదండీ, పరీక్షకు కట్టదలుచుకోలే దండీ!"

"ఏం?"

"ఏంలేదు లోకం మన్ని చూచి నవ్వుతోంది" నవ్వు మాని, పెద్దావిడ చేత చాకిరీ చేయిస్తూ, తిని కూచోడం మనకి మాత్రం ఏం బాగుంటుంది ఈ వయస్సులో కష్టం. పాపం అనుకోకుండా, వంట ఇంట్లోనే సరిపెడుతోంది.

"ఓహో ఇంతనుంచి చెప్పిన వుపోద్ఘాతం ఇందుకా? ఆవిడ వంటచెయ్యి ఏంచెయ్యాలి? లోకంకోసం మనని మానుకుంటామా? దాని తోవ దానిదీ మనతోవ మనదీ, నిన్న రాత్రి నూరిపోసిందంతా మరిచిపోయి మళ్ళీ మొదలుకొచ్చావా? ఆరు మారయినా, నూరు ఆరయినా ఇవాళనుంచీ ఈ చదివి విడచి పెడితే వప్పుకోను." అని ఆవేశంగా శాసించాడు.

చేసేదేం లేక మళ్ళీ పుస్తకం తీసుకుని కూలబడుతుంది లీల.

* * *

ఇంక నేను ఈ కొంపలో చాకిరీ చెయ్యలేకుండ వున్నానమ్మా! ఓచేతికి చెయ్యి తోడయితే చెయ్యొచ్చుంగాని ఒక్కర్తిని ఎంతకని వేగనుచెప్పు? ఇంత వయసులో ఓమూల కూచుంటే ఇంత ముద్ద పడెయ్యక పోవడం అదీ పోయి, వెట్టి చాకిరీ కూడాను! ఆ మబ్బమ్మ కోడలు చూడు అత్తగారిని కూచోపెట్టి అన్ని పనులూ చేస్తుంది. నా ఖర్మం కాకపోతే, వాడికి తెలియక పోయి హాయిగా వుంటాము దాచికున్న ప్రేమ వీళ్ళ కెలాగుంటుంది? తల్లి ప్రాణాన్నికదా? నే కష్టపడితే చూడలేడు. దశమినాడు బయలు దేరదా మనుకుంటున్నాను. నేను ఇంట్లోంచి వెడితే చాకిరీ వంటపట్టి దెబ్బని చదువుమాని బి. య్యే, ఎంప్యేలు మాని చాకిరీ చేసుకోక పోతే చూద్దురుగాని "నువ్వే చూస్తావుగా" అని పక్కింటి వెంకమ్మగారితో మరునా డుదయం అత్తగారు అంటోన్న మాటలు విని నిశ్చేష్టురాలయింది లీల.

"లీలా! అమ్మ అక్కదగ్గరకి వెడతానంటోంది వెళ్ళక తప్పదుట పరీక్ష అయ్యాక వెళ్ళమంటే చూడాలనుంది అంటోంది. పరీక్షలు ఇంక 20 రోజు లున్నాయి ఎలాగంటావు? నువ్వు వెళ్ళొద్దని చెప్పిచూడు!"

"వెళ్ళనిద్దురూ! చూడాలని వుందిగామో నన్ను చూచి త్వరగా రమ్మని చెప్పండి కాసిని రోజు లెలాగో గడుపుకుందాము అందుకోసం ఆవిడని ఆపకండి, మనకి భోజనం ఇబ్బంది లేదు

పరీక్ష లయ్యేవరకూ హోటలునుంచి తెప్పించు కుందాము ఆవిడ కోరికలు మనవల్ల కాకపోతే ఎవరివల్ల తీరతాయండీ? తప్పకుండా పంపండి. త్వరగా వచ్చెయ్యమని చెప్పండి. బాబుకి ఆమె దగ్గర చేరిక. లేకపోతే బెంగ పెట్టుకుంటాడు.

గిర్రున మూడు సంవత్సరాలు తిరిగి పోయాయి. లీల బి. య్యే. ఫస్టుక్లాసులో పేసయి ఆపూట్లోనే లేడీ వెల్ఫేరాఫీసరయి పెద్ద బంగ్లాలో బాల్కనీలో భర్తతోనుంచుని తోటలో నౌకరుతో ఆడుతున్న బాబుని చూస్తూ, "నా ఆశయాలన్నీ తీరాయి అండీ" అంది.

"నీకు మాత్రం తీరలా లీలా? మనమీదే దానివి ఆరాత్రి చెప్పినవన్నీ నిజమయ్యాయా? ఇంక మనకేమీ లోటుండదు. మన జీవితం ఆనందమయ మవుతుంది కదూ?"

"మీకన్నీ తీరాయేమోగాని, నాకుమాత్రం ఒక్కటి మిగిలిపోయిందండీ. అది తీర్చేవరకూ తృప్తి వుండదు నా జీవితానికి."

"ఏమిటి చెప్పు లీలా! నీ కోరిక నేనెప్పుడేనా కాదన్నానా? నా శాయశక్తులా ప్రయత్నిస్తాను చెప్పు."

అత్తయ్యగారు వెళ్లి మూడేళ్లయి పోయింది. ఆవిడ అక్కడ వుండటం, మన మిక్కడిలా వుండడము బాగాలేదండీ, ఇదంతా ఆవిడచలవే, మీరు ఎంత త్వరగా వెళ్లి అంతత్వరగా ఆమెని తీసుకొస్తే అంత బాగుంటుందండీ! నేనొచ్చి తరిమి కులుకుతున్నా నంటున్నారు ఇరుగు పొరుగులు. ఆమెలేనిది ఇల్లు బాగాలేదు. నా కోరిక తీరుస్తా నన్నారుగా? ఇదొక్కటే తీర్చండి!

"పోష్టు సార్!"

"అరే లీలా! అమ్మ రేపు మెయిల్లో వస్తోందిట! చూచావా? నేను శ్రమపడక్కర లేకుండా తెప్పించి నీ కోరిక తీరుస్తున్నాను! రేపటితో నీకోరిక తీరుతుందిగా? రేపు నువ్వే స్వయంగా మన కారు తీసుకెళ్లి ఆమెని తీసుకురావాలి తెలుసా?"

"రండత్తయ్యగారూ! ఇది మనకారే ఎక్కండి అని అత్తగారిని కూర్చోపెట్టి కారు ఇంటివైపు పోనిస్తోంది లీల.

గుమ్మంవద్ద బాబు నాడిస్తున్న కొడుకుని చూచి కోడలికి వుద్యోగం అవగానే కొడుకుని దాసుణ్ణిచేసి ఈవిడ వూరేగుతోంది గామోసు అనుకుంటూ, కారుదిగి బాగున్నావురా నాయనా! అంది.

ఏం బాగమ్మా నీవచ్చావుగనక ఇక యీరోజు నుంచి బాగుండాలి. నువ్వులేనిది బాగాలేదట రోజూ నీకోసం కలవరింతలే, రోజూ వెళ్లి తీసుకురమ్మని ఒకటే గోల. అమ్మాయితో నువ్వు కోరికతీర్చావుగనుక యింక నేను ఇంకా ఏంకావాలి అని లీలవైపు చూచి తీరిందా? అన్నాడు నవ్వుతూ.

కొడుకన్నమాటలతో తను అనవసరంగా కోడల్ని అన్న మాటలకి నొచ్చుకుని, లీలని ఆపాలు పడ్డందుకు విచారిస్తూ, ఎంత కాదురయితే మాత్రం అక్కడ వుండగలనురా? పిల్లల్ని అభిమానంగా చూస్తేమటుకు అల్లుడు పరాయివాడుకదా! కోడల్లా చూస్తాడా? రోజూ ఏదో మాటే మాట అంటూనే వుండేవాడు పిలిగొట్టి లేచివచ్చాను నాకు నీవూ, నాకు నేనూ, ఎంతయినా తప్పుంటదా? అంటూ, "ఏమమ్మా లీలా మడి కట్టుకోనా మరి" అంటూ లేస్తోంది

"ఇప్పుడత్తయ్యగారు ఎప్పుడు లేచారో లేచి స్నానంచేసి భోజనం చెయ్యండి. ఇంటి దగ్గర వస్తున్నాడు ఇంతదాకా ఎన్నడూ మిమ్మల్ని సుఖపెట్టలేదండీ! ఇకముందు ఏమీ చెయ్యకుండా బాబుతో ఆడుకొంటూ కూర్చోవాలి" అంది లీల నీళ్ల తొరుపుతో.

"ఎప్పుడుమాత్రం కష్టపెట్టేవు తల్లీ! ఎప్పుడూ నాకు ఇవ్వవలసిన గౌరవం ఇస్తూనే వున్నావు నేనే తొందరపడ్డాను గానీ, నాకు నచ్చిన కోడలవమ్మా" అని చెక్కిళ్లు ముద్దెట్టుకుంది ముసలావిడ సంతోషంతో.

ఇద్దర్ని చూస్తోన్న భర్త నేను నచ్చని కొడుకునా? అన్నాడు నవ్వుతో, అతని నవ్వులో ఇద్దరూ శృతి కలిపేరు,



జంటగా....

—ఫొటో : పి. గురుమూర్తి.